# భగత్‌సింగ్ నేటి యువతకు ఆదర్శం

- పలు నియోజకవర్గాల్లో స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించిన నాయకులు

రాంకోఠిలోని భగత్‌సింగ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

శంషాబాద్ రూరల్, మార్చి 23: స్వాతంత్ర సమరయోధుడు భగత్‌సింగ్‌ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఎన్ ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి జిల్లా ఆనంద్ ముదిరాజ్ అన్నారు. భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఎయిర్‌పోర్టుకాలనీలో శనివారం ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సల్మాన్, మున్సిపల్ అధ్యక్షుడు మణికంఠ, జగదీశ్, ఈశ్వర్, అభిషేక్, అజయ్, మనీ పాల్గొన్నారు.

**నేటి తరానికి భగత్‌సింగ్ ఆదర్శం**

బంజారాహిల్స్: దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన సర్దార్ భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా ఫిలింనగర్‌లోని భగత్ సింగ్‌కాలనీలో స్థానిక నేతలు, యువజన సంఘాల ప్రతినిధులు నివాళులర్పించారు. తన సాహసంతో బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన భగత్‌సింగ్ నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తారని వారు పేర్కొన్నారు.

**భగత్‌సింగ్ చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలి**

హిమాయత్‌నగర్: భగత్‌సింగ్ జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు. రాంకోఠిలోని భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు గ్యార నరేశ్, ఎండీ అన్వర్, హరీశ్, రఘు, కల్యాణ్, అరవింద్, సాయి, బన్నీ, వంశీ, సందీప్, రాము పాల్గొన్నారు.

**యోధుల త్యాగాలు వృథాకావు**

మైలార్‌దేవ్‌పల్లి: మైలార్‌దేవ్‌పల్లి పరిధిలోని మధుబన్‌కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో నవయువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం షహీద్ దివస్ నిర్వహించారు. భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. క్లబ్ అధ్యక్షుడు ఏర్వ కుమారస్వామి, ఉపాధ్యక్షుడు రమేశ్‌రెడ్డి, కార్యదర్శి గోంత్యల శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్లు కుడికల రాజేశ్వరి, శోభ, డి.సునీత, సాయి, మంగాదేవి ఉన్నారు.

**మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలి**

హిమాయత్‌నగర్: బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మేంద్ర పిలుపు నిచ్చారు. శనివారం నారాయణగూడలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షుడు ఎన్.శ్రీకాంత్, నగర అధ్యక్షుడు ఆర్.బాలకృష్ణ, నాయకులు శ్రీమాన్, షేక్ మహమూద్, అనిల్, శరత్, భూపతి, రాహుల్, భాస్కర్, ప్రవళిక, అనసూయ, మధురిమ, మౌనిక, సంగీత తదితరులు పాల్గొన్నారు.

**ఎస్సార్టీనగర్‌లో..**

ఎర్రగడ్డ: బోరబండ డివిజన్ ఎస్సార్టీనగర్‌లో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నేత బొట్టుశివ, డివిజన్ అధ్యక్షుడు కృష్ణమోహన్ పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి: ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

క్రీడాకారులతో ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, తదితరులు

శంషాబాద్ రూరల్, మార్చి 23: యువత క్రీడల్లో రాణించాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ అన్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టులోని డెకత్లాన్ ప్రాంగణంలో 16వ రాష్ట్ర స్థాయి రోల్‌బాల్ పోటీలను ఎమ్మెల్యే శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే ప్రతి క్రీడాకారుడు గెలిచి మంచిపేరు తీసుకువచ్చే విధంగా కృషి చేయాలన్నారు. క్రీడలు ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. పోటీల్లో 10 జట్లు పాల్గొన్నాయి. కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మారెడ్డి, రాష్ట్ర నాయకుడు గణేశ్‌గుప్త, మండల పార్టీ అధ్యక్షుడు చంద్రారెడ్డి, మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకటేశ్‌గౌడ్, నీరటి రాజుముదిరాజ్, కోచ్‌లు సయ్యద్ అహ్సాన్, అహ్మద్, ఇంతియాజ్, సఫీ క్రీడాకారులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డును నిర్మించాలి: ఆల్ కాలనీస్ ఫెడరేషన్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఆల్‌కాలనీస్ ఫెడరేషన్ సభ్యులు

బండ్లగూడ, మార్చి 23: బైరాగిగూడ నుంచి నార్సింగి వెళ్లే రహదారిలో బీటీ రోడ్డు వేయాలని ఆల్‌కాలనీస్ ఫెడరేషన్ సభ్యులు స్థానిక ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌తో పాటు అధికారులకు కోరారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బైరాగిగూడలో శనివారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి ప్రజా ప్రతినిధులతో పాటు అధికారులకు విజ్ఞప్తి చేశారు. వర్షకాలంలో రోడ్డు గుంతలమయంగా మారడంతో అనేక ఇబ్బందులకు గురతున్నామన్నారు. వెంటనే అక్కడ బీటీ రోడ్డును నిర్మించాలని వారు కోరారు.

## సహకార సంఘం అభివృద్ధిలో రైతులే కీలకం

సర్వసభ్యసమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ సతీశ్, తదితరులు

శంషాబాద్ రూరల్, మార్చి 23: సహకార సంఘం అభివృద్ధిలో రైతులు కీలకపాత్ర పోషిస్తున్నట్లు సహకార సంఘం చైర్మన్ బుర్కుంట సతీశ్ అన్నారు. మల్కారం సహకార సంఘం కార్యాలయం వద్ద సర్వసభ్యసమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. సహకార సంఘం రూ.19 కోట్ల టర్నోవర్ జరుగుతుందంటే అది కేవలం రైతుల సహకారమేనని అన్నారు. పంట రుణాలు స్వల్పకాలికంగా రూ.30లక్షలు, దీర్ఘకాలికంగా రుణాలు రూ.3 కోట్ల వరకు మంజూరు చేశామని తెలిపారు. సహకార సంఘం సభ్యులు రవికాంత్‌రెడ్డి, శంకరయ్య, రైతులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ లాంగ్వేజెస్‌పై తెలుగు విద్యార్థులకు శిక్షణ

ఖైరతాబాద్, మార్చి 23: విదేశాల్లో విద్యనభ్యసించేందుకు సిద్ధమవుతున్న తెలుగు విద్యార్థుల కోసం కంప్యూటర్ లాంగ్వేజెస్‌లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జాయిన్ డేవోప్స్ సంస్థ వ్యవస్థాపకుడు శివకుమార్‌రెడ్డి ఒక ప్రకటన తెలిపారు. ఈనెల 31 నుంచి ఆన్‌లైన్‌లో శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్నామని, ఏడురోజులు పూర్తిగా ఉచితంగా శిక్షణ ఇస్తామన్నారు. కోర్సు పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లు అందజేస్తారని, వివరాలకు www.joindevops.com సంప్రదించాలన్నారు.

## నేడు పన్ను పరిష్కార వేదిక

జూబ్లీహిల్స్, మార్చి 23: ఆస్తిపన్ను చెల్లింపుల్లో నెలకొన్న వివాదాల పరిష్కారానికి నేడు 19వ సర్కిల్ కార్యాలయంలో 'ఆస్తిపన్ను పరిష్కార వేదిక' నిర్వహించనున్నట్లు డిప్యూటీ కమిషనర్ సేవా ఇస్లావత్ తెలిపారు. బకాయి ఉన్నవారు 2022-23 వరకున్న ఎరియర్స్‌పై 90 శాతం మాఫీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆదివారం ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు కార్యాలయంలో నిర్వహించే కార్యక్రమంలో అసెస్‌మెంట్ల లోపాలతో పాటు వివాదాల పరిష్కారానికి సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు.

## వెనుక నుంచి ఢీకొట్టి.. ఆపై దాడి చేసి

ఖైరతాబాద్, మార్చి 23: ద్విచక్రవాహనాన్ని వెనుక నుంచి ఢీకొట్టిన ముగ్గురు వ్యక్తులు ఆ వాహనదారుడిపైనే దాడికి దిగారు. అదేదారిలో వెళ్తున్న పంజాగుట్ట సీఐ ఆ గొడవను నిలువరించి బాధితుడి ద్వారా ఫిర్యాదును స్వీకరించారు. చంద్రశేఖర్ అనే వ్యక్తి ఖైరతాబాద్ నుంచి పంజాగుట్టకు స్కూటీపై వస్తున్నాడు. ఎర్రమంజిల్ మెట్రో స్టేషన్ వద్ద రాంనగర్‌కు చెందిన రోహిత్, మోహిత, ముఖేశ్‌కుమార్ వెనుక వారి వాహనాలతో స్కూటీని ఢీకొట్టారు. దీంతో వారి మధ్య మాట మాట పెరగడంతో ఆ ముగ్గురు కలిసి చంద్రశేఖర్‌పై దాడి చేశారు. అటువైపు వెళ్తున్న పంజాగుట్ట సీఐ శోభన్‌కుమార్ వారిని అడ్డుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించుకునే బాధ్యత మాదే: కార్పొరేటర్

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో కార్పొరేటర్ వెంకటేశ్

బంజారాహిల్స్, మార్చి 23: సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానంలో బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌ను గెలిపించుకుంటామని జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్ అన్నారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో శనివారం కార్పొరేటర్ కలిశారు. ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తల కష్టంతో, బీఆర్ఎస్ జెండా మీద గెలిచిన నాయకులు మూడునెలలు తిరగకుండానే తమ స్వార్థంతో ఇతర పార్టీలోకి వెళ్లారని విమర్శించారు. అలాంటి వారిని ఓడించాలని కార్యకర్తలంతా పట్టుదలతో ఉన్నారని చెప్పారు. బస్తీల్లో నివసిస్తున్న పేదలందరూ నేటికీ బీఆర్ఎస్ వెంటనే ఉన్నారని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం తామంతా శ్రమిస్తామని చెప్పారు. మూడు నెలల్లోనే కాంగ్రెస్ మీద ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత ప్రారంభమైందని, రానున్న ఎన్నికల్లో మెజార్టీ సీట్లు గెలుచుకునేందుకు ప్రయత్నిద్దామని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చెప్పారని కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్ పేర్కొన్నారు.

## బీజేపీ నిరంకుశ పాలనపై సీపీఎం నిరసన

అప్పా చౌరస్తాలో నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

మణికొండ, మార్చి 23: కేంద్రంలోని బీజేపీ మోదీ ప్రభుత్వం నిరంకుశ ధోరణి అవలంభిస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీశ్ అన్నారు. పార్టీ ఆధ్వర్యంలో అప్పా చౌరస్తా వద్ద నిరసన చేపట్టారు. ఆయన మాట్లాడుతూ.. స్వచ్ఛందంగా పని చేసే ఈడీ, ఐటీ, సీబీఐలను తమ జేబు సంస్థలుగా బీజేపీ ప్రభుత్వం వాడుకుంటుందని అన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో చట్టం ఉల్లంఘనలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. బీజేపీ యేతర రాష్ట్రాల్లో మాత్రం కక్షపూరితంగా వ్యవహరిస్తూ ప్రతిపక్ష పార్టీల నాయకులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందులో భాగంగానే ఢిల్లీ సీఎం కేజ్రీవాల్, తెలంగాణ ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేశారని విమర్శించారు. మరోవైపు ప్రతిపక్ష కాంగ్రెస్ బ్యాంకు అకౌంట్లను సీజ్ చేసి ఎన్నికల్లో దెబ్బతీయాలని చూస్తుందన్నారు. ఇలాంటి నిరంకుశ విధానాలను తిప్పికొట్టాలని ప్రతిపక్ష పార్టీలపై చేస్తున్న దాడులను నిరసించాలని అన్నారు. కార్యక్రమంలో సీపీఎం గండిపేట మండల కన్వీనర్ జాజాల రుద్రకుమార్, ప్రవీణ్‌కుమార్, అనిల్, సునీల్, చారి, రవి, రాజుగౌడ్, వెంకటయ్య తదితరులున్నారు.

## పోలీస్ అకాడమి అసిస్టెంట్ డైరెక్టర్‌కు అభినందనలు

బండ్లగూడ: తెలంగాణ పోలీస్ అకాడమిలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న గంటా వెంకట్రావు హైదరాబాద్‌లో ఈ నెల 18 నుంచి 21 వరకు ఆలిండియా పోలీస్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో రెండు కాంస్య పతకాలను సాధించారు. దీంతో పోలీస్ అకాడమి డైరెక్టర్ అభిలాష బిస్ట్ ఆయనను అభినందించారు. ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ పోలీసులకు జాతీయ స్థాయిలో గుర్తింపు తేవడం హర్షణీయమన్నారు

## వడ్డెర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఆంజనేయులు

బండ్లగూడ, మార్చి 23: వడ్డెరల హక్కుల సాధన కోసం పోరాటం చేస్తానని వడ్డెర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆంజనేయులు పేర్కొన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం హిమయాత్‌సాగర్ గ్రామానికి చెందిన ఆంజనేయులును రాష్ట్ర వడ్డెర సంఘం ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ జాతీయ వడ్డెర సంఘం అధ్యక్షుడు వేముల వెంకటేశ్ నియామక పత్రాన్ని శనివారం ఆయన కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో చిన్న శ్రీశైలంయాదవ్, నరేందర్, రాజ్‌పాల్‌రెడ్డి, వి.నర్సింగ్‌రావు, రాంచందర్, బాల్‌రాజ్, గణేశ్, నాగరాజ్, వి.వెంకటేశ్ పాల్గొన్నారు.

## నేటి సమాజానికి లా గ్రాడ్యుయేట్లు అవసరం

సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్

హిమాయత్‌నగర్, మార్చి 23: నగరంలోని వివేకానందనగర్‌లో అనంత న్యాయ కళాశాల అనంతోత్సవ్ పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఉస్మానియా వర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ జీబీ రెడ్డి హాజరై లీగల్ ఎడ్యుకేషన్ దేశంలో దూసుకుపోతోందని అన్నారు. నేటి సమాజానికి లా గ్రాడ్యుయేట్లు అవసరమని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవీ చంద్రమతి, కరస్పాండెంట్ రవి హాజరై అనంత రాజమ్మ మెమోరియల్ గోల్డ్ మెడల్‌ను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు హోరెత్తించాయి

## నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

ఎంజీఐటీలో నిర్వాణ-2024లో సంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తున్న విద్యార్థులు

మణికొండ, మార్చి 23: విద్యార్థులు ఆకాశమే హద్దుగా తమ నైపుణ్యాలు అభివృద్ధి చేసుకుంటూ దేశ ఆర్థిక అభివృద్ధిలో భాగం కావాలని రక్షణ రంగ పరిశోధన సంస్థ(డీఆర్డీవో) డీఎస్సీ డైరెక్టర్ డాక్టర్ అనుపమ్‌శర్మ అన్నారు. గండిపేట్‌లోని మహాత్మా గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో నిర్వహించిన కళాశాల సాంకేతిక సంస్కృతిక వార్షికోత్సవం శనివారం ముగిసింది. డైరెక్టర్ అనుపమ్‌శర్మ మాట్లాడుతూ.. ఇది జ్ఞాన యుగం అని డిజిటలైజేషన్‌ద్వారా అంకుర పరిశ్రమల్లోని అన్ని సవాళ్లకు సమాధానం కనుగొనవచ్చునన్నారు. విద్యార్థులు కలలను సాకారం చేసుకోనే దిశగా కష్టపడాలని సూచించారు. అనంతరం అకాడమిక్ టాపర్స్‌కు బంగారు పతకాలను అందజేశారు. రాజపుష్ప ప్రాపర్టీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి.శ్రీనివాస్‌రెడ్డి, గ్రీన్కో గ్రూప్ వైస్ ప్రెసిడెంట్ ఎన్.శేషగిరిరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.చంద్రమోహన్‌రెడ్డి, నిర్వాణ-24 వైస్ చైర్మన్ డాక్టర్ కె.రామాంజనేయులు, స్టూడెంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అయేషా ఖహాన, అధ్యాపకులు పాల్గొన్నారు.

## పేదలకు ఉచితంగా కాశీయాత్ర అవకాశం

హిమాయత్‌నగర్, మార్చి 23: ఉచితంగా కాశీయాత్రకు వెళ్లేందుకు 45 మంది పేదలకు అవకాశం కల్పిస్తున్నామని శ్రీ కాశీ ఆశ్రమ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షుడు యాద అశోక్ గుప్త తెలిపారు. శనివారం హైదర్‌గూడలో యాత్రకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక పర్యటనలో భాగంగా ఈనెల 25 నుంచి ఏప్రిల్ 4వరకు ఉంటుందని చెప్పారు. ప్రతినెల కొంతమందిని ఎంపిక చేసి ఉచితంగా యాత్రకు పంపిస్తున్నామని, రైలు టికెట్లు, వసతి, భోజన ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఈ అవకాశాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి బిలకంటి రాజు, కోశాధికారి మంజుల పాల్గొన్నారు.

## ఎడ్యుకేషన్ ఫెయిర్‌కు స్పందన

బంజారాహిల్స్, మార్చి 23: విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విదార్థులకు అవగాహన కల్పించేందుకు ఓరియంట్ స్పెక్టా ఆధ్వర్యంలో బంజారాహిల్స్‌లోని తాజ్ దక్కన్‌లో శనివారం ఏర్పాటు చేసిన ఎడ్యుకేషన్ ఫెయిర్ నిర్వహించారు. విదేశాలకు చెందిన ప్రఖ్యాత వర్సిటీల ప్రతినిధులు నేరుగా విద్యార్థులతో మాట్లాడి అడ్మిషన్ల ప్రక్రియ, ఫీజుల వివరాలు, వీసా ప్రాసెసింగ్, కోర్సులపై అవగాహన కల్పించారని నిర్వాహకుడు శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు.

## ప్రయాణికురాలి పట్ల అసభ్య ప్రవర్తన

వెంగళరావునగర్, మార్చి 23: ప్రయాణికురాలి పట్ల ఉబర్ బైక్ డ్రైవర్ అసభ్యకరంగా ప్రవర్తించాడు. ఈ ఘటన మధురానగర్ పోలీసుస్టేషన్ పరిధిలోని జీటీఎస్ కాలనీవద్ద చోటుచేసుకుంది. రహ్మత్‌నగర్ సమీపంలోని జవహర్‌నగర్‌లో ఉండే ఓ ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్ (37) పంజగుట్టలోని కార్యాలయానికి వెళ్లేందుకు ఉబర్‌లో బైక్‌ను బుక్ చేసింది. రైడర్ ఎం.నరేందర్ ఎస్ఆర్ నగర్ వైపు నుంచి వెళ్లకుండా జీటీఎస్‌కాలనీ వైపు మళ్లించాడు. కంగారుపడిన ఆమె నిలదీయగా.. ఆమె చేయి పట్టుకుని వేధించాడు. బాధితురాలు మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు కూల్చివేత

శంషాబాద్ రూరల్, మార్చి 23: ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలను రెవెన్యూ అధికారులు శనివారం కూల్చివేశారు. శంషాబాద్ తహసీల్దార్ నాగమణి మాట్లాడుతూ.. మండలంలోని కవ్వగూడలో సర్వే నంబర్ 142, 143 ప్రభుత్వ భూముల్లో కొందరు అక్రమ నిర్మాణాలు చేపడుతున్న సమాచారంతో కూల్చివేశామని తెలిపారు. మండలంలో ప్రభుత్వ భూములు ఎక్కడ కబ్జాకు గురైన తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. కబ్జాలకు పాల్పడితే ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వివరించారు.

## బతికున్నంత కాలం బీఆర్ఎస్‌తోనే

- ఎంపీగా పద్మారావుగౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం
- హైదరాబాద్ గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ప్రసన్న రామ్మూర్తి

ఖైరతాబాద్, మార్చి 23: 'టీఆర్ఎస్ ఆవిర్భవించిన నుంచి ఆ పార్టీతోనే నా రాజకీయ ప్రయాణం మొదలైంది.. ప్రభుత్వాలు ఎన్ని మారినా.. బతికున్నంత కాలం బీఆర్ఎస్‌తోనే ఉంటా' అని బీఆర్ఎస్ సీనియర్ నేత, హైదరాబాద్ గ్రంథాలయ సంస్థ మాజీ చైర్‌పర్సన్ కె.ప్రసన్నరామ్మూర్తి తెలిపారు. సోమాజిగూడలోని ఆమె కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. నాటి ఉద్యమ నేత, నేటి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన ప్రతి పిలుపును విజయవంతంగా నిర్వహించామన్నారు. 2014, 2018లో బీఆర్ఎస్ గెలుపునకు శక్తివంచన లేకుండా పని చేశామని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకం ప్రజలకు చేరేలా కృషి చేశామని తెలిపారు. త్వరలోనే జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ గెలుపు బాధ్యతను తమ భుజాలపై వేసుకుంటామని పేర్కొన్నారు. సికింద్రాబాద్ ఎంపీ స్థానాన్ని పద్మారావుగౌడ్‌కు కేటాయించడం హర్షనీయమని, అందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంట్ పరిధిలోని ప్రతి నియోజకవర్గంలో తిరిగి ప్రజలను చైతన్యవంతులను చేసి పద్మారావును భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని స్పష్టం చేశారు.

## ప్రభుత్వ న్యాయవాదికి సన్మానం

పీపీ రాజ్‌కుమార్‌ను సన్మానిస్తున్న న్యాయవాదులు

జూబ్లీహిల్స్, మార్చి 23: రంగారెడ్డి జిల్లా కోర్టు జీపీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన వికారాబాద్ జిల్లాకు చెందిన ఎం.రాజ్‌కుమార్‌ను న్యాయవాదులు ఘనంగా సన్మానించారు. పడాల రామిరెడ్డి న్యాయ కళాశాల 2003 బ్యాచ్ న్యాయవాదులు యూసుఫ్‌గూడలో శనివారం సన్మానించారు. కార్యక్రమంలో కర్దాస్ పవన్, ఎం.పెంటారెడ్డి, నాయిని రవీందర్‌రెడ్డి, జయరాజ్, భాస్కరాచారి, సతీశ్, ఇంద్రసేనారెడ్డి, బ్రహ్మానందరెడ్డి, వెంకట్‌రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, దాసరి వేణుగోపాల్, వి.రమణారెడ్డి, ఎం.రాజేశ్‌యాదవ్, శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

## పిల్లలను తీసుకువెళ్లిన భర్తపై కేసు

బంజారాహిల్స్: భార్యతో గొడవపడి ఇద్దరు పిల్లలను తనతో పాటు తీసుకువెళ్లిన వ్యక్తిపై జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. కాకినాడకు చెందిన కె.దుర్గ అర్జున్‌రావు దంపతులు కొండాపూర్‌లో ఉంటున్నారు. కొంతకాలంగా భర్త వేధింపులు భరించలేక దుర్గ జూబ్లీహిల్స్ రోడ్ నం.25లోని తల్లి వద్దకు పిల్లలతో వచ్చింది. అదేరోజు భర్త వచ్చి పిల్లలను తీసుకొని వెళ్లిపోయాడు. భర్తకు ఫోన్ చేయగా పిల్లలను నీవద్దకు పంపించేది లేదని బెదిరించాడు. దుర్గ శనివారం జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా ఐపీసీ 363 సెక్షన్ కింద కేసు నమోదు చేశారు.

**బహిరంగ ప్రకటన**

శ్రీ కైలాష్ చంద్ర మా క్లయింట్ HDB ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ నుండి ఒరిజినల్ రిజిస్టర్డ్ లీజు డీడ్‌లు మరియు వాటికి సంబంధించిన డాక్యుమెంట్‌లను డిపాజిట్ చేయడంపై రుణాన్ని పొందారని సామాన్య ప్రజలకు ఇందుమూలంగా తెలియజేస్తున్నాము.
డాక్యుమెంట్ నెం. 1931, తేది 30-04-2014 నాటి ఒరిజినల్ రిజిస్టర్డ్ లీజు డీడ్, లోన్ అగ్రిమెంట్ నెం. 4921323 మరియు డాక్యుమెంట్ సీరియల్ నెం. 2014006009, ఆస్తి చిరునామా ప్లాట్ నెం.08, ఖస్రా నెం. 67, రాజస్వగ్రామ్ సంగరియా, జోధ్‌పూర్, రాజస్థాన్ పిన్‌కోడ్-342001. రైటర్స్ ఇన్ఫర్మేషన్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ లిమిటెడ్ హైదరాబాద్‌లో స్టోర్ చేయబడిన బార్‌కోడ్ నంబర్-HBT00254315 ఘాన్సీమియాగూడ నుండి తొండుపల్లికి ప్రయాణిస్తున్నప్పుడు పోయింది మరియు ఉత్తమ ప్రయత్నాలు మరియు ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నప్పటికీ కనుగొనబడలేదు. దీనికి సంబంధించి పోలీస్ కంప్లయింట్ నమోదైంది. ఎవరైనా పైన పేర్కొన్న ఒరిజినల్ డాక్యుమెంట్‌ను కనుగొన్న వ్యక్తి కింద సంతకం చేసిన వారితో దానిని అప్పగించండి.
సం/- ఎం.వై. లా ఫర్మ్ అండ్ అసోసియేట్స్ తరపున
ఎం. యాదయ్యా గౌడ్, అడ్వకేట్
#11-242, ఎం.ఆర్.ఓ.ఆఫీస్ ఎదురుగా, శంషాబాద్ రంగారెడ్డి, తెలంగాణ. 9182541234

## ప్రకృతి మార్పులో తేనెటీగల పాత్ర కీలకం

- వర్సిటీ వీసీ డాక్టర్ నీరజాప్రభాకర్


తేనెటీగల పెంపకంపై శిక్షణ బృందంతో వీసీ నీరజాప్రభాకర్ తదితరులు

వ్యవసాయ యూనివర్సిటీ, మార్చి 23: ఆరోగ్యకరమైన, నాణ్యత కలిగిన తేనె ఇవ్వడమే కాకుండా ఉద్యాన పంటల అధిక దిగుబడిలో తేనెటీగల పాత్ర కీలకమైందని కొండాలక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ నీరజాప్రభాకర్ అన్నారు. రాజేంద్రనగర్‌లోని ఔషధ మొక్కల విభాగం సమావేశపు మందిరంలో శనివారం ఏర్పాటు చేసిన తేనెటీగల పెంపకం శిక్షణ ముగింపు కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణలో ప్రస్తుతం ప్రకృతివనాలు, నర్సరీల పెంపకం వల్ల తేనెటీగలు మంచి ఫలితాలు ఇస్తాయన్నారు. కూరగాయలు, పూల తోటలపై వాలి మకరందాన్ని తీసుకుని మనకు నాణ్యత గల తేనెలను ఇస్తాయని గుర్తుచేశారు. జాతీ